

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

సోమవారం 26 మే 2025 4 పేజీలు




# రాజంపేట అడ్డా

# అద్భుత కట్టడాలకు గడ్డ..



- చారిత్రక ప్రాధాన్యత కలిగిన గ్రామంగా ప్రసిద్ధి
- ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న ప్రముఖ సంస్థానాలలో ఒకటి



**సూర్య రాజంపేట**

కామారెడ్డి జిల్లాలో రాజంపేట గ్రామనికి చారిత్రక ప్రాధాన్యత కలిగిన గ్రామంగా ప్రసిద్ధి చెందింది. ఇది పాపన్నపేట సంస్థానంలో భాగంగా ఉండి, సుమారు 500 నుండి 600 సంవత్సరాల క్రితం స్థాపించబడింది. మొదటగా ఈ గ్రామాన్ని సీతారములపల్లి అని పిలిచేవారు. తర్వాత రాజమ్మ అనే మహిళ ఈ గ్రామాన్ని దాదాపు 50 సంవత్సరాలు పాలించి, ఆమె పేరు మీదుగా రాజంపేట అనే పేరు వచ్చినట్లు చరిత్ర చెబుతోంది. 2లో





## ప్రశాంతంగా గ్రామ పాలన

# ఎంపిక పరీక్ష

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**

జిల్లాలో గ్రామ పాలన అధికారుల ఎంపిక పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గ్రామ పాలన అధికారుల స్క్రీనింగ్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ పరీక్షలో 401 మంది అభ్యర్థులకు గాను 377 మంది హాజరయ్యారని, 24 మంది ఆబ్సెంట్ అయ్యారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

## ఎల్లారెడ్డిలో భారీగా

# తిరంగా యాత్ర

- ఆపరేషన్ సిందూర్ విజయం, త్రివిధ దళాలకు వందనం
- ఆర్మీ జవాన్‌ను సన్మానించిన బిజెపి నాయకులు
- బిజెపి జిల్లా అధ్యక్షులు రాజులు

**సూర్య ఎల్లారెడ్డి**

పాకిస్తాన్ ఉగ్రవాదంపై భారత సైన్యం విజయదుందుభి మోగించింది. మన సైనికుల ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలకు దేశమంతా జేజేలు పలుకుతోంది. జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు ఆధ్వర్యంలో తిరంగ (మిగతా 2లో)






## అమ్మవారి చల్లని చూపు నియోజకవర్గ

# ప్రజలపై ఉండాలి

-ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

- బోనాల ఉత్సవాల్లో బోనమెత్తిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**

అమ్మవారి చల్లని చూపు జుక్కల్ నియోజకవర్గంలోని ప్రజలపై ఉండాలని, వర్షాలు పుష్కలంగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్లు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. ఆదివారం మండలంలోని మాగి గ్రామంలో ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ,ఎల్లమ్మ ఆలయాల వద్ద జరిగిన బోనాలు ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆలయంలో బోనం ఎత్తుకున్నారు.ఆయా ఆలయాల్లో ఆయన ప్రత్యేక (మిగతా 2లో)

# రాజంపేట అడ్డా

# అద్భుత కట్టడాలకు గడ్డ..

సూర్య రాజంపేట

## చరిత్ర, నేపథ్యం...

పాపన్నపేట సంస్థానం,ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న ప్రముఖ సంస్థానాలలో ఒకటి. ఇది ఒకానొక సమయంలో తెలంగాణలో మహారాణిలు పరిపాలన సాగించిన అరుదైన ఉదాహరణగా నిలిచింది. ఈ సంస్థాన పరిపాలనలో భాగంగా, రాజంపేట గ్రామం కూడా అభివృద్ధి చెందింది. రాజమ్మ పాలనలో గ్రామ చుట్టూ తొమ్మిది కోటబురుజులు నిర్మించబడ్డాయి. ప్రధాన ద్వారం పిట్టలగైనిలో ఉండగా, దీనిని సింహద్వారం అంటారు. ఇది పడమటి వైపున ఉంది.ఇతర ద్వారాలు తూర్పు, ఉత్తర, దక్షిణ దిశలలో ఉన్నాయి. తూర్పు ద్వారం వ్యాసం రాజయ్య ఇంటి పక్కన, ఉత్తర ద్వారం గైరిశెట్టి నాగభూషణం ఇంటి దగ్గర, దక్షిణ ద్వారం కట్టకుంట్ల వారి ఇంటి వద్ద ఉన్నాయి. అయితే ఇవన్నీ ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నాయి.



## చెరువులు వ్యవసాయం..

రాజంపేట గ్రామ వ్యవసాయానికి అవసరమైన నీటి వనరుల కోసం తొమ్మిది చెరువులు తవ్వబడ్డాయి. ఇవి దేవునికుంట, కుమ్మరి కుంట, మంగలి కుంట, ఊర చెరువు, చిన్నకుంట, కురెల్లి కుంట, వడ్ల రామన్న కుంట అనే పేర్లతో ఉన్నాయి. ఇవి వ్యవసాయంలో గణనీయంగా ఉపయోగపడతాయి.



## బావులు సొరంగ మార్గాలు...

ఈ గ్రామంలో రాతితో నిర్మించిన మూడు బావులు ఉన్నాయి. మొదటి బావి పిట్టలగైని వద్ద, రెండవది కాశీ విశ్వనాద్ ఇంటి దగ్గర, మూడవది మ్యాడం వారి పట్టభూమిలో ఉంది. ఈ బావుల నుండి గోల్కొండ కోట, పాపన్నపేట సంస్థానం, దోమకొండ సంస్థానాలకు రహస్య సొరంగ మార్గాలు ఉన్నాయి. వీటిని శత్రుదుర్భేగ్యంగా, రహస్య సంచలనంగా రూపొందించారు.

గ్రామంలోని సోమయాజులు అనే అతను గోల్కొండ కోటలో వంట పనిచేసేవాడు. అతను ఒక రోజు కోట నుండి బంగారు, వెండి నాణేలు మరియు ఆభరణాలను దొంగిలించి, సొరంగ మార్గం ద్వారా గ్రామానికి చేరుకున్నాడని చెబుతారు.

## వాణిజ్యం రవాణా...

రాజంపేటలో ఒకప్పుడు వాణిజ్యం బాగా అభివృద్ధి చెందినది. కామారెడ్డి వాసులు ఉప్పు కొనుగోలు చేయడానికి రాజంపేటకు వచ్చేవారు. నిజాం కాలంలో సికింద్రాబాద్ నుండి నాందేడ్ వైపు వెళ్తున్న దక్షిణ మధ్య రైల్వే లైన్ మొదట ఈ గ్రామం మీదుగా వేసే ప్రణాళికలు ఉన్నా, దొంగల బీభత్సం కారణంగా మార్గాన్ని తలమడ్ల మీదుగా మార్చారు.అలాగే జాతీయ రహదారికి దూరంగా ఉండటం, గ్రామానికి ఇప్పటికీ సింగిల్ రోడ్ మాత్రమే ఉండటం వంటి కారణాలతో, ఈ గ్రామం మరింత అభివృద్ధిని సాధించలేకపోయింది.

## నేటి స్థితి...

2016 వరకు గ్రామంగా ఉన్న రాజంపేట మండల కేంద్రంగా మారింది. కానీ మౌలిక సదుపాయాల్లో కొంత వెనుకంజలో ఉంది. ఇటీవల కురిసిన వర్షాల వల్ల పిట్టలగైని వద్ద సింహద్వారం కూలిపోవడం గ్రామస్తులను ఆందోళనలోకి నెట్టింది. వారు పురావస్తు శాఖ అధికారులను స్పందించమని, ఈ చారిత్రక మూల్యాన్ని రక్షించమని కోరుతున్నారు...



# ఉద్యమకారుల హామీలు జూన్ రెండులోపు ప్రకటించాలి.

సూర్య- బాన్సువాడ.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి రావడానికి ఎన్నికల ముందు ఉద్యమకారులకు న్యాయం చేస్తామని పలుహామీలు మేనిఫెస్టోలో పొందుపరిచారని వాటినినెరవేర్చాలనిఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ సీమశ్రీనివాసరావు అన్నారు ఆదివారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశంనిర్వహించారు. ఈ సమావేశానికి బాన్సువాడ నుంచి మలిదశ ఉద్యమకారులు తరలి వెళ్లారు సమావేశంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మీనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను జూన్ 2వ తారీకు లోపు ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగిందని బాన్సువాడ మలిదశ ఉద్యమకారులు తెలిపారు.సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సమా కిరణ్ రెడ్డి, బీజేపీ వెంకట్ రెడ్డి,జనరల్ సెక్రటరీ పల్లి వినయ్,బాన్స్ వాడ మలి దశ ఉద్యమకారులు ఉడుత గంగాధర్ గుప్త, గంజివార్ చందు, డిభాస్కర్ గౌడ్, కృష్ణ, దత్తు (రాజు ), పవన్, సాయికుమార్, గంగారాం, నగేష్లు పాల్గొని ఉద్యమకారుల సమస్యల పై చర్చించినట్లు తెలిపారు.

# సోమార్పేట్ గ్రామానికి చెందిన క్యాస దేవేందర్ ఆర్మీ జవాన్ ను ఘనంగా సన్మానం ...!

**- ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్మ సాయిబాబా.**

సూర్య ఎల్లారెడ్డి

కుటుంబ సభ్యులను సన్నిహితులను వదిలి...దేశ రక్షణ కోసం అహర్నిశలు పనిచేస్తూ.సిక్కిం, చైనా బార్డర్లో విజయవంతంగా విధులు ముగించుకొని స్వగ్రామానికి చేరుకున్న సోమర్పేట్ గ్రామానికి చెందిన క్యాశ దేవేందర్ ఆర్మీ జవాన్ కు శనివారం స్థానికులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం..తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న ఇలాంటి దేశ సైనికులకు నా చేతుల మీదుగా చిన్న చిరు సత్కారం చేయడం.. ఎనలేని సంతోషాన్ని ఇచ్చింది అని అన్నారు.. ఇలాంటి దేశ సైనికులకు ఎప్పటికీ రుణపడి ఉంటామని.. భవిష్యత్తులో వారు ఇలాంటి సింధూర విజయాలు సాధించాలని.. పాకిస్తాన్ వంటి శత్రు దేశాలకు, భారత్ వైపు కన్నెత్తి చూసే ఉగ్ర మూకల భరతం పట్టాలని.. నా దేశం వైపు కన్నెత్తి చూస్తేనే వణికేలా చేసి, భారత త్రివిధ దళాల సత్తా చూపించాలనికోరారు కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకుడు నాగం శ్రీని వాస్, ఆశ మొల్ల సాయిబాబా తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నార



# ఎల్లారెడ్డి లో భారీగా తిరంగా యాత్ర

(మొదటి పేజి తరువాయి)

ర్యాలీ నిర్వహించారు జాతీయ జెండాలు చేత బూని జై జవాన్ అంటూ నినాదాలు చేస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా...త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞతగా మన దేశ ఐక్యతకు చిహ్నంగా తిరంగా యాత్రను ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీచౌక్ వరకు ఘనంగా నిర్వహించారు సైనికుల ధైర్యసాహసాలకు కృతజ్ఞతగా దేశభక్తిని చాటుకుంటూ ప్రతి ఒక్కరూ ఈ తిరంగా యాత్రలో పాల్గొని విజయవంతం చేశారు అనంతరం ఆర్మీ జవాన్ శివ కు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అసెంబ్లీ ఇన్చార్జ్ భాణల లక్ష్మారెడ్డి , డాక్టర్, మర్రి రామి రెడ్డి , మాజీ మంత్రి నేరెళ్ళ ,ఆంజనేయులు ,మర్రి బాలకిషన్, బత్తిని దేవేందర్ , బాబు రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ రవీందర్ రావు , గంగారెడ్డి ,సాయిలు జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు హారిక , జిల్లా మహిళా నాయకురాలు మ్యాథరి సుజాత అసెంబ్లీ ఇంచార్జ్ లింగారావు , వివిధ మండలాల అధ్యక్షులు ఎల్లారెడ్డి ఇంచార్జ్ రాజ్ మోహన్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు రాజేష్ , మండల అధ్యక్షులు నర్సింలు , జనరల్ సెక్రెటరీ నరేష్ , బీజేవైయం పట్టణ అధ్యక్షులు శంకర్ మాజీ పట్టణ అధ్యక్షులు కుశల కంటి సతీష్ , సీనియర్ నాయకులు నక్క గంగాధర్, కోవూరి బాలరాజ్ , ప్యాలాల రాములు , జనముల పోచయ్య రమేష్ ,గజానంద్, సాయిరెడ్డి, మంజరిగణేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు

# అమ్మవారి చల్లని చూపు నియోజకవర్గ ప్రజలపై ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

పూజలు చేశారు.బోనాల ఉత్సవాల్లో పోతరాజుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఆలయాల వద్దకు గ్రామస్తులే కాకుండా వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ఆలయాల వద్ద భక్తులందరూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ బోనాల ఉత్సవాలను ప్రతి ఏటా గ్రామస్తులంతా కలిసి ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.సోమవారం గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్,గుర్రపు శ్రీనివాస్, గుర్రపు వెంకటేశం లతో పాటు గ్రామస్తులు,ఉమ్మడి నిజాంసాగర్ మండలం నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మాడల్ హౌస్ ప్రారంభోత్సవం

సూర్య బిబిపేట్

బీబీపేట్ మండల కాంగ్రెస్ నాయకులకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూతారీ రమేష్ నాయకుల సమావేశంలో తెలియజేయునది ఎమనగా బుధవారం రోజునా తేది 28-05-2025 రోజున మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభించడానికి ప్రభుత్వ సలహాదారు గౌరవ మహమ్మద్ షబ్బీర్ అలీ , ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, విచ్చేయుచున్న తరుణంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు, అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ యస్ యు ఐ,సేవాదళ్, మహిళా కాంగ్రెస్, కిసాన్ సెల్ అనుబంధ సంస్థల కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయగలరని ఇదే ఆహ్వానంగా భావించి రాగలరని మనవి కోరారు.

# 50 శాతం సబ్సిడీపై జిలుగ విత్తనాలు

సూర్యలింగంపేట్

వానకాలం సీజన్ కు సంబంధించిన జిలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని ఆదివారం మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ తెలిపారు.లింగంపేట్ మండలంలోని లింగంపేట్ సొసైటీలో 100 బస్తాలు, నల్లమడుగు సొసైటీలో 100 బస్తాలు, శెట్పల్లి సంగారెడ్డి సొసైటీలో 100 బస్తాలు మొత్తం 300 బస్తాలు జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. జిలగ విత్తనాలు కిలో ఒక్కంటికి పూర్తి ధర 142 .50,సబ్సిడీపై కిలో ఒక్కంటికి ధర 71.25 ఉందన్నారు.ఒక్కో బస్తా 30 కిలోలు ఉంటుందని అన్నారు.30 కిలోల బస్తా ధర సబ్సిడీపై 2137.50 వస్తుందన్నారు.అవసరమైన రైతులు తమ పట్టా పాస్ బుక్కుతో పాటు ఆధార్ కార్డును తీసుకొని ఏఈఓ వద్ద పర్మిట్ తీసుకోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు డబ్బులు చెల్లించి జిలుగ విత్తనాలు తీసుకోవాలని అన్నారు.

సూర్య
www.suryaa.com



# ఎట్టకేలకు స్పందించిన జిపి అధికారులు

**సూర్య మోర్తాడ్**

ఎట్టకేలకు మోర్తాడ్ గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ రోడ్ సెంట్రల్ లైటింగ్ పనుల కోసం ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్యలో మట్టి పోసే కార్యక్రమ పనులను ప్రారంభించారు. ఈ రోడ్డు చీకటిలో మగ్గుతోందని అనేక పర్యాయాలు వార్తలు రావడంతో స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు మొరం మట్టిని పోయడం ప్రారంభించారు. మోర్తాడ్ గ్రామం నుండి బస్టాండ్ వరకు రోడ్డు విస్తరణలో భాగంగా సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఎన్నో ఏళ్లుగా గ్రామ ప్రజలు కోరుతున్న మేరకు గత ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులను చేపట్టింది. గతంలో మున్నూరు సంఘ భవనం నుండి జాతీయ రహదారి వరకు సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అయితే మధ్యలో ఉన్న మొండి వాగుపై అదనపు బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో అక్కడ రోడ్డు డివైడర్ పనులు నిలిచిపోయాయి. మోర్తాడ్ విద్యుత్ సబ్ స్టేషన్ నుండి పోలీస్ స్టేషన్ వరకు డివైడర్ పనులు చేపట్టలేదు. ఆ తర్వాత కాలంలో మొండి వాగుపై నూతన బ్రిడ్జిని ప్రారంభించడంతో బ్రిడ్జికి రెండు వైపులా రోడ్డు డివైడర్ పనులను పూర్తి చేశారు. డివైడర్ పనులు చేపట్టిన కాంట్రాక్టర్




అందులో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, మట్టి నింపి మొక్కలు నాటాల్సిన పనులు మూలనపడ్డాయి. ఇప్పటికీ రెండు సంవత్సరాల కాలం గడిచిపోతోంది. పనులు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. సెంట్రల్ లైటింగ్ తో రోడ్డు మొత్తం వెలిగిపోతున్నప్పటికిని ప్రధానమైన మొండివాగు బ్రిడ్జిలు మాత్రం అంధకారంలోనే మగ్గిపోతున్నాయి. రాత్రి సమయాల్లో ఈ బ్రిడ్జిలపై నడిచే పాదచారులకు అనేక ఇబ్బందులు తప్పడం లేదు. గుంపులు గుంపులుగా ఉండే కుక్కలు ఎక్కడ దాడులకు పాల్పడుతాయోనని ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఉదయం పూట మార్నింగ్ వాక్ వచ్చే పాదాచారులు, భయం భయంగానే బ్రిడ్జిలను దాటుతున్నారు. ఈ సమస్య విషయంలో అనేక సార్లు వార్తలు వచ్చినా కూడా ఏనాడు అధికారులు పట్టించుకోలేదు. తాజాగా మోర్తాడ్ గ్రామపంచాయతీ అధికారులు స్పందించి డివైడర్ లో మొరం వేసి నింపుతున్నారు. కనీసం మొక్కలైన పెంచుదామని ఉద్దేశంతోనే డివైడర్ లో మొరం వేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఇంతవరకు బాగానే ఉంది. కాని సెంట్రల్ లైటింగ్ పనులను ఎందుకు చేపట్టడం లేదన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. ఎట్టకేలకు గ్రామపంచాయతీ అధికారులు స్పందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, ఏర్పాటు చేసిన డివైడర్లలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందనే అభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా అధికారులు స్పందించి సంబంధిత కాంట్రాక్టర్ పై ఒత్తిడి తేవాలని ప్రజలు కోరుతున్నారు. విద్యుద్దీకరణ పనులను పూర్తిచేసేలా చొరవ చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలికంగానైనా ప్రధానంగా మొండివాగు బ్రిడ్జిపై విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తే కొంతమేరైనా సమస్య పరిష్కరించబడుతుందని అధికారులను కోరుతున్నారు. చీకటిలో మగ్గిపోతున్న బ్రిడ్జికి కొత్త అందాలు సమకూర్తాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# భారత సైనికుల ను కలిసిన బిజెపి రాష్ట్ర మాజీ కార్యదర్శి మురళీధర్ గౌడ్

**సూర్య - కామారెడ్డిజిల్లా ప్రతినిది**

దేశ సరిహద్దులో పనిచేస్తున్న భారత జవాన్లను కలిసిశుభాకాంక్షలు తెలియజేశారు.భారత సైనికులను కలవడం నా అదృష్టంగా భావిస్తు న్నానని తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మేడ్చల్ ఇంచార్జ్ మురళీధర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్నారు. భారత్ దేశం,బంగ్లాదేశ్ మధ్య సరిహద్దు వద్ద ఇండో,బంగ్లా త్రిపుర రాష్ట్ర ల వద్ద ఉన్న సరిహద్దు ప్రాంతం కు వెళ్లి మన భారత సైనికుల ను కలిసి వారి సైనిక ప్రదర్శనలు తిలకించడం జరిగింది. ఈ



సందర్భంగా వారి ధైర్య సాహ సాలు వారు దేశ రక్షణ కోసం సరి హద్దు వద్ద కంటికి రెప్పలా మన దేశాన్ని కాపాడుకుంటూ ఉన్నార న్నారు. ఈ సందర్భంగా వారికి స్వయంగా కలిసి శుభాకా ంక్షలు తెలియజేయడం సంతోషంగా ఉందనీ, భారత ప్రజలమైన మేమంతా మీ వెంటే ఉంటామని తెలియజేయడం జరిగిందన్నారు. సరిహద్దు ప్రాంతానికి వెళ్లి అక్కడ మన సైనికులను మనకోసం కష్టపడుతున్న వారిని చూసి గర్వంగా ఉందనీ, నా జీవితంలో వారిని ప్రత్యక్షంగా కలువడం వారికి శుభాకాంక్షలు తెలియజేసినందుకు నాకు చాలా సంతోషం కలిగింది, ఇది నాకు నా జీవితంలో ప్రత్యేక మైన రోజు గా భావిస్తున్నాను అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సాయి మెస్ టిఫిన్ సెంటర్లో అగ్ని ప్రమాదం

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ నగరంలోని బస్ స్టాండ్ వద్ద గల సాయి మెస్ టిఫిన్ సెంటర్లో అగ్ని ప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం టిఫిన్ సెంటర్, కిచెన్ లో మంటలు అంటుకున్నాయి. ఆ సమయంలో కస్టమర్లు లేకపోవడం ప్రమాదం తప్పింది. టిఫిన్ సెంటర్, కిచెన్ సెంటర్, కిచెన్ ఇరుకు ప్రాంతంలో ఉండడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం అగ్ని మాపాక శాఖ కు సమాచారం ఇవ్వడంతో ఫైరింజెన్ లు వచ్చి మంటలను అర్పుతున్నాయి. పక్కనే ఉన్న మరో టిఫిన్ సెంటర్ ను మూసి వేశారు. అగ్ని ప్రమాదం కు గల కారణా లు తెలియ రాలేదు. సాయి టిఫిన్ సెంటర్ పైన మెస్ తో పాటు లాడ్జి వసతి ఉండడంతో అక్కడ ఉన్న వారిని ఖాళీ చేయించారు. ప్రమాదం జరిగినప్పుడు చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

# అచ్చంపేట్ లో జీలుగ విత్తనాల పంపిణీ

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని అచ్చంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ఆది వారం సహకార సంఘ చైర్మన్ నరసిం హారెడ్డి రైతులకు జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం విత్తనాలను రాయితీ పై ఇస్తుందన్నారు.30 కిలోల బస్తా ధర 2137.50 రూపాయలని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్, సంఘ కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్ లతోపాటు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి ( కొత్త బస్టాండ్ )

# ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద గల శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ అభివృద్ధి కమిటీని ఆదివా రం ఉదయం 11 గంటలకు కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ ధర్మకర్త రాజన్న గారి లక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడి అభివృద్ధి తో పాటు గుడికి వచ్చే భక్తులకు పలు సౌక ర్యాలు కల్పించేందుకు ఈ కమిటీ పని చేస్తుందని అన్నారు. ఈ కమిటీ లో ఆమెతోపాటు రాజన్న గారి శ్రీకాంత్, ఆబోతుల పద్మ, సోమ దత్త చాటో ఉపాధ్యాయ, రాజన్న గారి వరాలు, రాజన్న గారి వెంకటేష్, జక్కుల వనిత, మగ్గిడి శ్రీనివాస్, తోకల రమ, డాకూరి మోహన్, కనకంటి హరీష్ ( చిన్న ) , జొన్నల వేణు, విట్టల్ ముదిరాజ్ ( ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు ) నరసవ్వ, రాజన్న గారి అండాలు, కే ఉష, ఎం రమేష్, ఎం శ్రీనివాస్, మణి ప్రసాద్, సంతోష్ శర్మ, పోత గోని నారా గౌడ్, రాచర్ల నవీన్ కుమార్ చాట్ల వేణుగోపాల్, లక్ష్మీకాంత్, వడ్నాల శంకర్ తదితరులతో కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# రేషన్ లబ్ది దారులకు మూడు నెలల బియ్యం ఒకే సారి పంపిణి

**సూర్య - మోపాల్,**



నిజామాబాద్ జిల్లాలో మూడు నెలల రేషన్ కోటను ఒకే సారి పంపిణి చేయనున్నట్లు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పెర్కన్నారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. జూన్, జులై, ఆగస్టు, నెలలకు సంబంధి ంచి రేషన్ కార్డు అబ్దిదారులకు ఒకేసారి రేషన్ బియ్యంను పొందవచ్చని సూసి%శీ%చారు. అకాల వర్షాలు వరదలు, గోదాముల్లో నిల్వ సమస్యలను దృష్టిలో ఉంచుకొని మున్నేళ్ల రేషన్ ఒకే సారి అందాజేస్తున్నామని అన్నారు. అయితే ఎక్కడ అవకతవకలు జరగకుండా పౌర సరఫరాల శాఖధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

# రైతులు జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

## - సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ

**సూర్య నిజాంసాగర్**



ప్రభుత్వం ద్వారా రైతుల కోసం సబ్సిడీ పై వచ్చిన జీలుగ విత్తనాల ను రైతులు సద్వినియోగం చేసుకో వాలని గున్కుల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వాజిద్ అలీ అన్నారు. ఆదివారం మహమ్మద్ నగర్ మండల కేంద్రం లోని సహకార సంఘం ఆవరణలో రైతులకు జీలుగు విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 30 కిలోల బస్తా ధర 2137.50 రూపాయలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని నవ్య, ఏఈవో రేణుక, సహకార సంఘ సిబ్బంది, రైతులు మిడత సాయిలు, మల్లారెడ్డి, గజ్జల బలరాం లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన వరి కొనుగోలు కేంద్రం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం లోని ఆరేపల్లి గ్రామం లో నడుస్తున్న వరి కొను గోలు కేంద్రంలో ఇప్పటివరకు 122 మంది రైతుల నుంచి 3752 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేశారు. ఈ ధాన్యాన్ని సీతారామ రైస్ మిల్, శంకధరా రైస్ మిల్కి తరలించారు. ప్రతి క్వింటాలుకు రూ.2300 ప్రభుత్వ మద్దతు ధరగా ఇచ్చారు. రైతుల సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాన్ని విజయవంతంగా నిర్వహించారు. అధ్యక్షురాలు నర్మల రామవ్వ, ఏపీఎం సాయిలు, సీసీ రమేష్, వివోఏ సిద్దేశ్వరి, హరీష్, ట్యాబ్ ఆపరేటర్ విక్కీ సహకారంతో నేటితో కేంద్రాన్ని ముగించారు.

# స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా ప్రముఖుల నియామకం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




స్వదేశీ జాగరణ మంచ్ కామారెడ్డి జిల్లా మహిళా ప్రముఖ్ గా మండల శైలేజ, జిల్లా కో కన్వీనర్ గా రాజేశ్వర్ గౌడ్,లను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ v ముక్కా హరీష్ బాబు ఆదివారం ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్ లో జరిగిన స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ ప్రాంత కార్యసమితి సమావేశాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన నియమించారు. జిల్లాలో స్వదేశీ జాగరణ మంచ్ కార్యక్రమాలను మరింత విస్తృత పరిచేందుకు కృషి చేస్తామని నూతనంగా నియమించబడ్డ మహిళా ప్రముఖ్ మండల శైలేజ, జిల్లా కో కన్వీనర్ రాజేశ్వర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత యువ ప్రముఖ్ డా.వంగ రాహుల్ కుమార్, జిల్లా సంఘర్షణ వాహిని ప్రముఖ్ డా.సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

# జూన్ 1 న తె ర వే రెండవ జిల్లా మహాసభలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వచ్చేనెల జూన్ 1 న ఆదివారం రోజు తెలంగాణ రచయితల వేదిక (తె ర వే) కామారెడ్డి జిల్లా రెండవ మహాసభలను కామారెడ్డి లోని కర్షక్ బీఈడీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు గఫూర్ శిక్షక్ అల్లి మోహన్ రాజ్ అన్నారు. కర్షక్ బిఈడి కళాశాలలో దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ జిల్లా రెండవ మహాసభలు మూడు సెషన్లుగా నిర్వహిస్తున్నామని భాష సాహిత్య సాంస్కృతిక విధానం సామాజిక దృక్పథం మారుతున్న దేశ కాల పరిస్థితులు రచయిత



బాధ్యతలు అంశాలపై చర్చ జరుగుతుందని ముఖ్య అతిథిగా ప్రముఖ కవి రచయిత పరిశోధకులు ఆద్య కళ వ్యవస్థాపకులు ఆచార్య జయ ధీర్ తిరుమలరావు,విమలక్క అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యతెరవే రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ కవి రచయిత కొండి మల్లారెడ్డి ఈ జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో తెరవే బాధ్యులు తదితరులు తెరివే కార్యకర్తలు పాల్గొంటారని గఫూర్ శిక్షక్ తెలిపారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో తెరవే జిల్లా బాధ్యులు ప్రధాన కార్యదర్శి మోహన్ రాజ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ని శెట్టి గంగ ప్రసాద్ కాసర్ల రామచంద్రం నాగభూషణం లింగం కాషా నరసయ్య వాగులాభరణం సుధాకర్ పిడిఎస్యు విటల్ హనుమంత్ రెడ్డి సురేష్ సాయి ప్రభాస్ బాల్ రాజయ్య అల్లాడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

### మాజీ కో ఆప్షన్ ఎడ్ల కిషన్ కుమార్తె పెళ్లికి ఆశిస్సులు అందించిన

## ఎమ్మెల్యే మదన్మోహన్, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మునిసిపాలిటి మాజీ కోఆప్షన్ ఎడ్ల కిషన్ కుమార్తె వివాహ వేడుక ను ఆదివారం ముత్యపు రాఘవులు కళ్యాణ మంటపంలో వేద పండితుల చేతుల మీదుగా అంగరంగ వైభవంగా



నిర్వహించారు ఈ వివాహ కార్యక్రమానికికు ఎల్లారెడ్డి నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, బారాస మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ లు పాల్గొన్నారు నవ దంపతులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు, బారాస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వెంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి , గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ లు మాజీ జడ్పీటీసీలు మాజీ ఎంపీటీసీలు రాగా, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెంట



మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఎరుకల సాయిలు, ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, బారాస మండల పట్టణ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ గుప్తా, అరవింద్ గౌడ్ తో పాటు బారాస మండల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి మంచి బత్ కార్యక్రమంలో

## పాల్గొన్న కామారెడ్డి బిజెపి నాయకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ పరిధి లో స్థానిక దేవునిపల్లి బిజెపి నాయకుని ఇంట్లో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 122వ సంచిక మనకి బాత్ కార్యక్రమం లో కామా రెడ్డి పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్ ఉపాధ్యక్షులు చిన్నోల రజినీకాంత్ రావు అవధూత నరేందర్ పెద్దోళ్ల గోపాల్ రావు సిరికొండ ప్రభాకర్ కంటలే రజినీకాంత్ రాము బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు అలాగే చూస్తున్న దేశ రక్షణ నల వ్యవస్థను పటిష్టంగా తయారు చేసిన విధానాన్ని ఆయన వివరించడం చాలా సంతోషంగా ఉందని మంకీ బాత్ కార్యక్రమంలో బిజెపి నాయకు లకు దేశ ప్రజలకు ఎన్నో మంచి సందేశాత్మక మాటలు తెలిపారని ఆరు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## హరిప్రియ ను అభినందించిన గ్రామ మాజీ సర్పంచ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఆదివారం ప్రకటించిన ఈసెట్ ఫలితాలలో రంగం పేట గ్రామానికి చెందిన హరి ప్రియ ఠాగూర్ ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ లో ఉచిత సీటు సంపాది ంచారు వెయ్యి లోపు రాష్ట్ర ర్యాంకు ఉన్నవారికి మూడు లక్షల నాలుగు లక్షల ఫీజు ఉన్న ప్రభుత్వం చెల్లిస్తుంది ప్రైవేట్ కాలేజ్ అయినా గవర్నమెంట్ కాలేజ్ అయినా ఉచిత సీటు సంపాదించిన హరి ప్రియకు కృతజ్ఞతలు తెలిపిన పోసానిపేట గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గిరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పోసాని పేట్ గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిందని ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.

## దాబా హెూటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని మాగి గేటు వద్ద మెంగారం శ్రీనివాస్ నూతన దాబా హెూటల్ ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, గుర్రపు శ్రీనివాస్, బాల్ సాయిలు లతో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుడిలో వెండి, నగదు చోరీ

**సూర్య కమ్మర్ పల్లి**




కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో శనివారం రోజున అర్ధరాత్రి రెండు ద్విచక్ర వాహ నాలు దొంగతనం అయినట్లు ఎస్ ఐ జి.అనిల్ రెడ్డి తెలిపారు మరియు ఊరి చివరలో ఉన్న పెద్దమ్మ పోచమ్మ గుడిలో గుర్తు తెలియని దుండగులు గుడికి వేసి ఉన్న తాళాలు పగులగొట్టి మూడు గ్రాము వెండి, ఒక్క గ్రాము బంగారం నగదు చోరీ చేసినట్లు తెలిపారు.

## తెలంగాణ జాగృతి కన్వీనర్ కు ఘన సన్మానం

**సూర్య,లింగంపేట్**



తెలంగాణ జాగృతి కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టిన కామారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎదురు గట్ల సంపత్ గౌడ్ కు యువకులు సన్మానం చేశారు. ఆదివారం లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన యువకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. మా గ్రామానికి చెందిన సంపత్ గౌడ్ రాజకీయంగా ఎదగడం మాకు సంతోషం కలిగించిందని యువకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాపరెడ్డి,సాయి రెడ్డి,వెంకట్, శ్రీనివాస్, సాయికుమార్, సాయిలు,కృష్ణ,సంతోష్, లు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య /సదాశివనగర్:**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి జడ్పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎస్ ఎస్ సి 2000-2001 విద్యార్థులు ఆదివారం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలల్లో చదువుకున్న చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారి బాగోగులను తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు యాదయ్య, విద్య సాగర్, హరీష్, సంతోష్,సంతోష్ గౌడ్,సుమన్,మల్లేష్ పాల్గొన్నారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న జెసిబి, ట్రాక్టర్లు పట్టుకున్న ఎస్సై

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ గ్రామ శివారులో అక్రమంగా మొరం తరలిస్తున్న 8 ట్రాక్టర్లు 1 జెసిబి ని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ పట్టుకున్నారు. ఎస్ఐ శివకుమార్ తెలిపిన ప్రకార ం వివరాలు ఇలా ఉన్నాయి.

ఆదివారం ఎలాంటి అనుమతి లేకుండా మొరం తవ్వుతున్న జెసిబిని, మొరం లోడుతో ఉన్న 2 ట్రాక్టర్లను, 6 ఖాళీ ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు.

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో టూరిజం శాఖ

## మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ కు సన్మానం

**సూర్య వేములవాడ**




తెలంగాణ టూరిజం శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీను వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన సంద ర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త అనిల్, డా"మద్ది సత్యనారాయణ, కోశాధికారి డాక్టర్ వెంకన్న, సేవాదళ్ కమిటీ గౌరవ అధ్యక్షులు మాడిశెట్టి కృపాల్, జాయింట్ సెక్రెటరీ కొమ్మ నటరాజ్, ఉప్పుగడ్డ వాడకట్టు సంఘం అధ్యక్షులు పాత శ్రీధర్, ప్రధాన కార్యదర్శి పుల్లూరి శ్రీనివాస్, కోశాధికారి మురంశెట్టి దీపక్, శివ సాయి వాడకట్టు సంఘం ప్రధాన కార్యదర్శి వంగల మహేష్, కోశాధికారి పైడా కృష్ణమోహన్, మంటప హనుమాన్ వాడకట్టు సంఘం ప్రధాన కార్యదర్శి కటకం అశోక్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు ఐత వెంకటేశ్వర్లు మరియు మాజీ పట్టణ అధ్యక్షులు రేణికింది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర నాయకులు ఏఎల్ మల్లయ్యకు ఘన నివాళి

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ పట్టణ శివారులో గంగపుత్ర విద్యార్థి వసతి గృహంలో గంగపుత్ర సంఘం సీనియర్ నాయకులు దివం గత నేత ఏ ఎల్ మల్లయ్య కు ఘన నివాళి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మోసం అంజయ్య మాట్లాడుతూ గంగపుత్ర జాతికి ఎనలేని సేవ చేసిన మహెూన్నతమైన వ్యక్తి మల్లయ్య అని కొనియాడారు. ప్రతి ఊరు తిరిగి గంగపుత్రుల హక్కుల కోసం ఎంతోగానో పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుక్కల రామస్వామి ,పరిపాలి సుధాకర్ ,సూర్య ప్రకాష్, గడప నరసింహస్వామి, పాక కొమురయ్య, మర్రి శ్రీనివాస్, గడప కోటేష్ కుమార్ ,మోసం అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.